17-07-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఇప్పుడు మీరు తండ్రి, టీచర్, సద్గురువు - ముగ్గురి సమ్ముఖములో కూర్చొన్నారు, తండ్రి కృప ఏమిటంటే - వారు టీచరుగా అయి మిమ్మల్ని చదివిస్తున్నారు, సద్గురువుగా అయి తోడుగా తీసుకువెళ్తారు"

ప్రశ్న:- పిల్లలైన మీరు తండ్రితో చేసిన ప్రతిజ్ఞ ఏమిటి? మీ కర్తవ్యము ఏమిటి?

జవాబు:- తండ్రితో ప్రతిజ్ఞ ఏమిటంటే - బాబా, మేము మీ నుండి ఏదైతే వింటామో, దానిని ఇతరులకు కూడా తప్పకుండా వినిపిస్తాము, తమ సమానంగా తయారుచేస్తాము. మన కర్తవ్యము తండ్రి సమానంగా అందరినీ చదివించడము ఎందుకంటే ఇప్పుడు బుద్ధి తాళం తెరుచుకుంది. ఏ విధముగా మనం వారసత్వాన్ని తీసుకుంటున్నామో, అదే విధంగా దయార్ద్ర హృదయులుగా అయి ఇతరులకు కూడా వారసత్వాన్ని ఇప్పించాలి.

పాట:- తల్లిదండ్రుల ఆశీర్వాదాలను తీసుకోండి... (లే లో దువాయేం మా బాప్ కీ...)

ఓంశాంతి. ఇప్పుడు పిల్లలు మాత-పితల సమ్ముఖములో కూర్చుని ఉన్నారు లేక పిల్లలు స్కూలులో టీచర్ వద్ద కూర్చుని ఉన్నారు. మేము జ్ఞానాన్ని వినేందుకు సద్గురువు వద్ద కూడా కూర్చున్నామని పిల్లలకు తెలుసు. ఎవరి ద్వారా వినేందుకు? జ్ఞాన సాగరుడైతే తండ్రి మాత్రమే. మనకు శిక్షణను ఇచ్చేందుకు వారు పరంధామం నుండి విచ్చేసారని తెలుసు. మీ బుద్ధి పరంధామము, మధురమైన ఇంటి వైపు జోడించబడి ఉంది. చదివించడమైతే ఇక్కడే జరుగుతుంది, మాత-పితల సమ్ముఖములో కూర్చొన్నారు, అయినా కూడా బుద్ధియోగము లేక స్మృతి నిర్వాణధామము వైపే ఉంది. మనము తండ్రితోపాటు ఇంటికి వెళ్ళనున్నాము. తర్వాత విష్ణువు ఇంటికి వస్తాము. అది కూడా ఇల్లే, ఇది కూడా ఇల్లే. అత్తవారి ఇల్లు అయిన శ్రీకృష్ణపురికి వెళ్ళాలి. మొదట యోగ్యులుగా తయారుచేసే తండ్రిని స్మృతి చేయాలి. తల్లిదండ్రులు కన్యను యోగ్యురాలిగా తయారుచేస్తారు కదా. అత్తవారింటికి వెళ్తే తల్లిదండ్రులను ప్రత్యక్షము చేస్తుంది - ఈ కుమార్తె చాలా మంచిది, సులక్షణమైనది అని అంటారు. మనము పరమపిత పరమాత్ముని సమ్ముఖములో కూర్చున్నామని, చదువుకుంటున్నామని ఇప్పుడు మీకు తెలుసు. తండ్రి పిల్లల కోసం చాలా కష్టపడతారు. ఇదే వారి కృప. కొడుకు బ్యారిస్టరుగా అయితే - తల్లిదండ్రులు బాగా పాలన చేసారు, చదివించారు అని అంటారు. తల్లిదండ్రులు రచయిత కూడా అవుతారు, డైరెక్టర్ కూడా అవుతారు. కొడుకులకు తండ్రి వైపు మోహము ఉంటుంది. కూతురుకు తల్లి వైపు మోహము ఉంటుంది ఎందుకంటే కొడుకులకు తండ్రి నుండి వారసత్వము లభించనున్నది. కుమారి వెళ్ళి తల్లిగా అవుతుంది. ఇప్పుడు ఇక్కడ మీరు బ్రాహ్మణ కుల భూషణులుగా ఉన్నారు. బ్రాహ్మణులు మహిమ చేయబడతారు. ప్రజాపిత బ్రహ్మ సంతానమైతే చాలామంది ఉన్నారు. ఆ బ్రాహ్మణులను కూడా మీరు అడగవచ్చు - మీరు ముఖ వంశావళినా లేక బ్రహ్మ ముఖ సంతానమా? గర్భము నుండి జన్మించినవారైతే లౌకిక మాత, పితల నుండి జన్మ తీసుకుంటారు. బ్రహ్మ ముఖము నుండి మీరు ఎప్పుడు జన్మించారు? అని అడిగితే చెప్పలేరు. మనం బ్రహ్మ ముఖ కమలము నుండి దత్తత తీసుకోబడ్డామని మీకు ప్రాక్టికల్ గా తెలుసు. శివబాబా దత్తత తీసుకున్నారు. ఇక్కడ మీరు - మేము తండ్రి, టీచరు, గురువు - ముగ్గురి సమ్ముఖములో కూర్చొని ఉన్నామని భావిస్తారు. తండ్రి అయితే మ్యానర్స్ ను నేర్పిస్తారు - శ్రీకృష్ణుని వలె గుణవంతునిగా, సర్వ గుణ సంపన్నునిగా... ఇక్కడే తయారవ్వాలి, పురుషార్థము చేసి. రాధే-కృష్ణులు పూర్వ జన్మలో ఎవరు అనేది మనుష్యులకు తెలియదు. ఇది కేవలం పిల్లలైన మీకు మాత్రమే తెలుసు. ఎవరైతే పూజ్యులుగా ఉండేవారో, వారే పూజారులుగా అయ్యారు, మళ్ళీ పూజ్యులుగా అవుతారు. పూజారులు అని భక్తులనే అనడం జరుగుతుంది. నరుని నుండి నారాయణునిగా లేక బికారి నుండి రాకుమారునిగా తయారుచేసే వారసత్వాన్ని తండ్రి తప్ప ఇంకెవ్వరూ ఇవ్వలేరు. ఒకవేళ ఎవరైనా మిమ్మల్ని - మీరు ఏం చేస్తున్నారు అని అడిగితే, మేము గాడ్ ఫాదర్ ద్వారా చదువుకుంటున్నాము అని మీరు చెప్పండి. లక్ష్యము, ఉద్దేశ్యము అయితే ప్రతి ఒక్కరి బుద్ధిలోనూ ఉంది కదా. మనం బాబా నుండి అనంతమైన వారసత్వాన్ని తీసుకుంటున్నాము. లక్ష్మీ-నారాయణులుగా లేక రాకుమారులుగా-రాకుమారీలుగా అవ్వడమే స్వర్గ వారసత్వము. ఇక్కడ ఈ కాలేజీలో మీరు రాకుమారులుగా-రాకుమారీలుగా అవుతారు. మనం భవిష్య కొత్త విశ్వానికి రాకుమారులుగా-రాకుమారీలుగా అయ్యేందుకు చదువుకుంటున్నామని మీకు తెలుసు. కొత్త విశ్వాన్ని సత్యయుగము అని అంటారు. సత్యయుగములో లేక కలియుగములో ఉండేది మనుష్యులే కదా. జ్ఞానం కూడా మనుష్యులకే లభిస్తుంది. జంతువులకైతే ఇవ్వరు. మనుష్యులు దైవీ గుణాలు కలవారిగా ఉండేవారు. ఇప్పుడు ఆసురీ

గుణాలు కలవారిగా అయ్యారు, మళ్ళీ మనము దైవీ గుణాలు కలవారిగా అవుతాము. ఇది పిల్లలైన మీ బుద్ధిలో ఉంది. ఇది సహజముగా అర్థం చేసుకోవలసిన విషయము. 84 జన్మల చక్రము కూడా భారత్ కోసమే ఉంది. 84 జన్మల చక్రము యొక్క రహస్యము ఇంకెవ్వరి బుద్ధిలోనూ కూర్చోదు. స్వదర్శన చక్రము శ్రీకృష్ణునికి ఉండేది. విష్ణువు అంటే లక్ష్మీ-నారాయణుల కంబైండ్ రూపము. బాల్యములో రాధే-కృష్ణులుగా ఉండేవారు. కానీ అది కూడా కేవలం శ్రీకృష్ణునికే చూపిస్తారు. రాధేకు ఎప్పుడూ చక్రాన్ని చూపించరు. లక్ష్మికి కూడా చూపించరు, కేవలం నారాయణునికే చూపిస్తారు లేదా విష్ణువుకు చూపిస్తారు. అందులో లక్ష్మి కూడా వచ్చేస్తారు. వాస్తవానికి స్వదర్శన చక్రధారులు మీరు.

గాడ్ ఫాదర్ ద్వారా మనం చాలా అద్భుతమైన చదువును చదువుకుంటున్నామని మీకు తెలుసు. వారే జ్ఞాన సాగరుడు, మనుష్య సృష్టికి బీజ రూపుడు, సత్యమైనవారు, చైతన్యమైనవారు. ఆత్మనే సత్యము మరియు చైతన్యము అని అంటారు. శరీరాన్ని సత్యము మరియు చైతన్యము అని అనలేరు. చిన్న పిల్లల శరీరము 5 నెలల వరకు జడముగా ఉన్నా కూడా గర్భములో వృద్ధి పొందుతూ ఉంటుంది. వృద్ధి అయితే ప్రతి వస్తువు పొందుతూనే ఉంటుంది. కానీ ఈ మనుష్య ఆత్మ గొప్పది. మనుష్యులకు మహిమ కూడా జరుగుతుంది, అలాగే మనుష్యులకు నింద కూడా జరుగుతుంది. ఇంగ్లాండ్ ప్రధాని చర్చికి వెళ్ళినప్పుడు వారితో పాటు పిల్లిని కూడా తీసుకువెళ్ళారని వార్తాపత్రికలో ముద్రించారు. చూడండి, పిల్లికి కూడా ఎంత గౌరవము ఉంటుంది. అక్కడకు మీరు కూడా అనుమతి పత్రం లేకుండా వెళ్ళలేరు కానీ పిల్లికి అనుమతి పత్రం లభించింది. కుక్క కూడా భగవంతుడిని తలచుకుంటుంది అని చాలామంది మనుష్యులు అంటారు! అది అరుస్తూ ఉంటుంది కదా! వారు కూడా కేవలం గాడ్ అని అంటారు కానీ ఏమీ తెలియదు. మరి మనుష్యులకు మరియు జంతువులకు ఏం తేడా ఉన్నట్లు? మీరు ఇప్పుడు ఎంత ఉన్నతముగా అవుతారు. ఇప్పుడు మీకు చాలా మహిమ వెలువడుతుంది. ప్రాక్టికల్ గా మీ ప్రభావము వెలువడినప్పుడు - ఇప్పుడిక బ్రహ్మాకుమారీల వద్దకు వెళ్ళాలి అంతే అని అంటారు. బ్రహ్మాకుమార-కుమారీలు శివుని మనవలు మరియు మనవరాళ్ళు. బాబా అయితే ఒక్కరే కదా. మమ్మా ఒక్కరే, బాబా ఒక్కరే, వారి ద్వారా మీరు రచించబడతారు. మనము శివబాబా మనవలము మరియు మనవరాళ్లము అని మీకు తెలుసు. ఇందులో వృద్ధులా లేక యువతనా అన్న విషయమేమీ లేదు. మనం శివబాబాకు మనవలము, బ్రహ్మాకు పుత్రులము, మనవలము అయినట్లు. ఇది ఎంత సహజమైన విషయము. ఇది బ్రాహ్మణుల కులము కదా. రచయిత అయితే తండ్రే. శివబాబా పిల్లలమైన మనం ఈ వృక్షము యొక్క మొట్టమొదటి స్థాపకులమని మీకు తెలుసు. ఈ బ్రహ్మా సంగమములో కాండము వద్ద కూర్చున్నారు కదా. మనము ఉన్నతోన్నతమైన శివబాబాకు మనవలము, వారి నుండి మనము స్వర్గ వారసత్వాన్ని పొందుతున్నాము. ఈ విషయాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. దేహ సహితముగా ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ మరచి అశరీరిగా అవ్వాలి. ఇప్పుడు మనం తిరిగి తాతగారి వద్దకు వెళ్ళాలి లేక మధురమైన ఇంటికి వెళ్ళాలి. మనం శివబాబాకు మనవలము-మనవరాళ్లము. తండ్రి కూడా తప్పకుండా కావాలి. తప్పకుండా మనం బ్రహ్మాకుమారులము, కుమారీలము, శివునికి మనవలము, తాతగారి వారసత్వమే లభిస్తుంది. విశ్వ రాజ్యాధికారాన్నే సత్యమైన స్వరాజ్యము అని అంటారు. మొత్తం విశ్వమంతటికీ మీరే యజమానులుగా అవుతారు. మీకు ఎవరి భయమూ లేదు. దానిని అద్వైత రాజ్యం అని అంటారు. అక్కడ ఇతరులు ఎవ్వరూ ఉండరు. సర్వగుణ సంపన్నులుగా, అహింసా పరమో ధర్మంవారిగా అవుతారు. బాబా అర్థం చేయించారు - హింస రెండు రకాలుగా ఉంటుంది, ఒకటి దైహిక హింస, రెండవ హింస, కామ ఖడ్గాన్ని ఉపయోగించడము. మనం డబుల్ అహింసకులము. సత్యయుగములో హింస విషయము ఉండదు. దైహిక హింసా ఉండదు, వికారాల హింస ఉండదు. అహింసా పరమో దేవీ-దేవతా ధర్మం అని అంటారు. మనం అందులో సభ్యులుగా అవుతాము. బ్రాహ్మణుల నుండి మళ్ళీ మనము దేవతలుగా అవుతాము. మనకు మనుష్యులు అన్న పేరు తొలగిపోతుంది. మనం మనుష్యుల నుండి దేవతలుగా అవుతాము. ఏ విధంగా బ్యారిస్టరు, ఇంజనీరు మొదలైనవారిగా అవుతారు. ఏ విధంగా అయ్యారు అనేది స్వయం వారికే తెలుసు. ఈ చదువు ద్వారా దేవతలుగా అవుతామని మీకు తెలుసు. ఇది చాలా సహజము. వెరైటీ ధర్మాల ఈ వృక్షము ఏదైతే ఉందో, దీని ఆదిమధ్యాంతాల జ్ఞానం మీకు ఉంది, ఇది ఇంకెవ్వరికీ లేదు. మన తండ్రి, టీచరు మనల్ని చదివించేందుకు పరంధామం నుండి వచ్చారని మీకు తెలుసు. పరంధామం ఎంత ఉన్నతమైనది. విమానాలు కూడా అక్కడికి చేరుకోలేవు. బాబా రెక్కలు లేకుండా ఎలా వచ్చి చదివిస్తున్నారు, కావున అంతటి సంతోషము ఉండాలి. మన బాబా టీచరు కూడా. ఉండడము పరంధామంలో ఉంటారు, అక్కడి నుండి వచ్చి మనల్ని చదివిస్తారు. వారు చాలా సేవ చేయవలసి ఉంటుంది. భక్తులను కూడా సంతుష్టపరిచే సేవను చేయవలసి ఉంటుంది. భక్తులకు నా గురించి తెలియదు. వారికి నేను ఎంత సేవను చేస్తాను, నవ విధ భక్తి చేసేవారి కోరికను కూడా పూర్తి చేస్తాను. ఆ సాక్షాత్కారాన్ని కూడా పిల్లలు చూసారు. నవ విధ భక్తిలో - శ్రీకృష్ణా, దర్శనము ఇవ్వండి, అంటూ కూర్చుండిపోతారు. కళ్ళ నుండి జోరు-జోరుగా కన్నీరు కారుస్తూ

ఉంటారు. ఎప్పుడైతే ఇటువంటి తీవ్ర భక్తిని చేస్తారో, అప్పుడు సాక్షాత్కారము చేయిస్తాను. అది భక్తి మార్గము. కావున ఈ సమయంలో వారిని కూడా సంతుష్టపరుస్తాను. మీకైతే సమ్ముఖములో కూర్చొని వినిపిస్తాను, చదివిస్తాను. భగవానువాచ అయితే తప్పకుండా ఉంది. ఇందులో అనుమానమేమీ లేదు. గీతలో కూడా రాయబడి ఉంది - ఓ పిల్లలూ, మిమ్మల్ని నరుని నుండి నారాయణునిగా తయారుచేయడానికి రాజయోగాన్ని నేర్పిస్తున్నాను. కానీ శ్రీకృష్ణుని పేరు వ్రాసేసారు. శ్రీకృష్ణుని ఆత్మ అయితే ఈ సమయంలో అంతిమ జన్మలో ఉన్నారు, వారు కూర్చొని చదువుకుంటున్నారు. తప్పకుండా సూర్యవంశీయులు, చంద్రవంశీయుల రాజధాని స్థాపించబడుతోందని పిల్లలకు తెలుసు. మనం పురుషార్థము చేసి తప్పకుండా వారసత్వాన్ని తీసుకుంటాము. బాబా ఎంతటి దయార్ద్ర హృదయులు! వారు వచ్చి పిల్లలను దత్తత తీసుకుంటారు. పిల్లలు అంటారు - బాబా, మీరూ వారే, మేము కూడా వారిమే, మళ్ళీ వచ్చి కలుసుకున్నాము. మీరు ఆ బాబాయే, మేము మీ ఆ పిల్లలమే. ఇప్పుడు మీరు రాజ్య-భాగ్యాన్ని ఇచ్చేందుకు వచ్చారు. బాబా మళ్ళీ మనల్ని చదివిస్తున్నారు. మనం శివునికి మనవలము, మనవరాళ్ళము. ప్రజాపిత బ్రహ్మ పేరు కూడా ప్రసిద్ధమైనది. స్వర్గ రచయిత పరమపిత పరమాత్మయేనని, వారసత్వము వారి నుండే లభిస్తుందని మీకు తెలుసు. బ్రహ్మకు కూడా వారి నుండే లభించింది. ఈ తండ్రి బ్రాహ్మణులైన మీతో మాట్లాడుతున్నారు. ఎంత మంచి రీతిలో అర్థం చేయిస్తారు. మరి ఎందుకు మర్చిపోతారు? బాబా యొక్క ఇంట్లో కూర్చున్నారు. బాబాయే టీచరుగా అయి చదివిస్తారు. మనం రాజయోగము నేర్చుకుంటున్నాము. మనం శాంతిధామానికి వెళ్తాము, తర్వాత సుఖధామంలోకి వస్తాము. ఈ కలియుగీ ప్రపంచము యొక్క వినాశనం జరగనున్నది. కల్పక్రితము వలె మీరు సాక్షీగా అయి చూడవలసి ఉంటుంది. చూస్తూ వెళ్ళండి - పరీక్షలు ఎలా పాస్ అయ్యారు, వినాశనం ఎలా జరిగింది, ఎక్కడైతే విజయం పొందారో మళ్ళీ అక్కడే జన్మ ఎలా లభిస్తుంది, మహళ్ళు మొదలైనవాటిని ఎలా నిర్మిస్తారు? అంతేకానీ బంగారు ద్వారక కిందకు వెళ్ళిపోయింది, అది బయటకు వచ్చేస్తుందని కాదు అన్నది బుద్ధిలో ఉంది. రావణుడికి కూడా బంగారు లంక ఉండేది అని అంటారు. అటువంటిదైతే ఏమీ లేదు. బంగారు మహళ్ళు దేవతలకు ఉంటాయి. ఇప్పుడవి లేవు. ఇప్పుడైతే భారత్ యొక్క నావ మునిగిపోయింది. ఇప్పుడు పిల్లలైన మీరు నరకము రూపీ విషయ సాగరము నుండి రక్షిస్తారు. ఇకపోతే స్టీమర్ మొదలైనవాటి విషయమేమీ లేదు. సాగరుని పిల్లలైన మీరు కాలిపోయి భస్మమైపోయారు. కామ చితిపై కూర్చొని నల్లగా అయిపోయారు. మీరు సుందరముగా ఉండేవారు, తర్వాత నల్లగా అయిపోయారు. భారత్ యొక్క దేవీ-దేవతలైన మీరు ఎంత సుందరముగా ఉండేవారు! మీరందరూ శ్యామ-సుందరులు. మేము ఎవరి ఎదురుగా కూర్చున్నాము అన్నది పిల్లలకు తెలుసు. గాడ్ ఫాదర్ కూర్చొని రాజయోగాన్ని నేర్పించే సత్సంగము ఏదీ ఉండదు. నిరాకార తండ్రి ఎవరో ఒకరి శరీరములోకి వచ్చి ఉంటారు కదా. శ్రీకృష్ణుడిలా ఎలా వస్తారు. అయితే, శ్రీకృష్ణుని ఆత్మ తప్పకుండా ఇక్కడే ఉంది కదా.

ఇప్పుడు మీ బుద్ధి తాళము తెరుచుకుంది. మనము బాబా ద్వారా విశ్వానికి యజమానులుగా అవుతామని, వారసత్వాన్ని తీసుకుంటామని మీకు తెలుసు. మీరే మమ్మా-బాబా అని అంటారు, కావున మీరు చదువులో ఫాలో చేయాలి, అందుకే ఫాలో ఫాదర్ అని అంటూ ఉంటారు. సత్యమైన ఫాదర్ కావాలి కదా, ఆర్టిఫిషియల్ వారు కాదు! గాంధీని కూడా బాపూజీ అని అనేవారు కానీ వారసత్వమైతే ఏమీ లభించలేదు. అది హద్దు బాపూజీ నుండి హద్దు వారసత్వము అయినట్లు. వారిని అనంతము అని అనరు. ఈ అనంతమైన బాపూజీ అయితే పరంధామం నుండి వచ్చారు. మిమ్మల్ని స్వర్గానికి యజమానులుగా చేస్తారు. ఇప్పుడు మీరు త్రికాలదర్శులుగా అయ్యారు మరియు మీరే వైకుంఠానికి యజమానులుగా అవుతారు. అనంతమైన తండ్రి పట్ల ఎంతటి ప్రేమ ఉండాలి! ఇతర సాంగత్యాలను తెంచి మీ ఒక్కరితోనే సాంగత్యాన్ని జోడిస్తాను. మీ ఈ ప్రతిజ్ఞ తండ్రితో ఉంది. ఎంత ప్రేమగా తండ్రి కూర్చొని పిల్లలకు అర్థం చేయిస్తారు! శివబాబా ఎప్పుడు వచ్చారు? రక్షాబంధనము ఎప్పుడు జరిగింది? దైవీ గుణాలను ఎలా ధారణ చేసారు? అని ఇతరులు ఎవరైనా ఎలా తెలుసుకోగలరు. గీతా శాస్త్రాన్ని చదువుతారు, వింటారు కానీ ఏమీ అర్థం చేసుకోరు. మీరు నోటి ద్వారా చెప్తారు. ఇందులో శాస్త్రాలు మొదలైనవాటి విషయమేమీ లేదు. భగవంతుడు కూర్చొని నేర్పిస్తారు. సంగమములోనే నేర్పించారు. ఇప్పుడు మీరు సమ్ముఖములో వింటారు కావున నషా ఎక్కుతుంది. మళ్ళీ ఆ నషా తగ్గిపోకూడదు. ఇక్కడ మనుష్యులు ఎవరూ చదివించడం లేదు. పరమపిత పరమాత్మ, ఎవరైతే జ్ఞాన సాగరుడో, వారు చదివిస్తున్నారు. బ్రహ్మకుమార-కుమారీలు అందరూ వింటున్నారు. విని మళ్ళీ ఇతరులకు వినిపిస్తారు. బాబా నుండి విని మళ్ళీ తప్పకుండా వినిపిస్తాము అని మీ అగ్రిమెంట్ ఉంది. లేదంటే దేని కొరకు విన్నట్లు! ఇప్పుడు మీరు అనంతమైన తండ్రికి పిల్లలుగా అయ్యారు. తండ్రి అంటారు, నన్నొక్కరినే స్మృతి చేయండి. దేహ సహితంగా దేహం యొక్క అన్ని సంబంధాలు మొదలైనవాటిని విడిచిపెట్టండి. శివుడు తండ్రి, మీరు సాలిగ్రామాలు. తండ్రి మరియు పిల్లలు. తండ్రి అంటారు - నేనూ నిరాకారీ, మీరు కూడా నిరాకారీగా ఉండేవారు. తర్వాత ఇక్కడకు పాత్రను

అభినయించడానికి వచ్చారు. ఇప్పుడు మళ్ళీ తిరిగి వెళ్ళాలి. బాబా బ్రహ్మాండానికి యజమాని. మీరు కూడా బ్రహ్మాండానికి యజమానులుగా ఉండేవారు. దానిని పరంధామము, నిర్వాణధామము, మూలవతనము అని అంటారు. ఇవన్నీ పేర్లు. మూలవతనము, సూక్ష్మవతనము, స్థూలవతనము - ఈ చక్రము ఎదురుగా తిరుగుతూ ఉంటుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. చదువులో మాత, పితలను ఫాలో చేయాలి. ఉన్నతోన్నతమైన ధామం నుండి భగవంతుడు మమ్మల్ని చదివించడానికి వస్తారు అని సంతోషముగా ఉండాలి.

2. ఇప్పుడు మనం తిరిగి మధురమైన ఇంటికి వెళ్ళాలి, అందుకే అశరీరిగా అయ్యే అభ్యాసము చేయాలి. దేహ సహితంగా అన్నీ మర్చిపోవాలి.

వరదానము:- శబ్దము నుండి అతీతముగా శ్రేష్ఠ స్థితిలో స్థితులై ఉంటూ శాంతి శక్తిని అనుభవము చేసే మాస్టర్ బీజరూప భవ

శబ్దము నుండి అతీతంగా ఉండే శ్రేష్ఠ స్థితి సర్వ వ్యక్త ఆకర్షణల నుండి దూరంగా ఉండే అతీతమైన మరియు ప్రియమైన శక్తిశాలి స్థితి. ఒక్క క్షణమైనా ఈ శ్రేష్ఠ స్థితిలో స్థితులైనట్లయితే దాని ప్రభావముతో మొత్తము రోజంతటిలో కర్మలు చేస్తూ కూడా స్వయములో విశేషంగా శాంతి శక్తిని అనుభవము చేసుకుంటారు. ఈ స్థితినే కర్మాతీత స్థితి, తండ్రి సమానమైన సంపూర్ణ స్థితి అని అంటారు. ఇదే మాస్టర్ బీజరూప స్థితి, మాస్టర్ సర్వశక్తివాన్ స్థితి, ఈ స్థితి ద్వారా ప్రతి కార్యములో సఫలత అనుభవము అవుతుంది.

స్లోగన్:- ఎవరి ప్రతి మాట మహావాక్యముగా ఉంటుందో, వారే మహాన్ ఆత్మ.